ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 20.05.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని తో చర్చలు జరుపుతారు.
2. భారత్ ప్రపంచంలోనే అల్పసంఖ్యాక వర్గాలకు అత్యంత సురక్షితమైన, సమానత్వంతో కూడుకున్న ప్రదేశమని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు.
3. దేశంలో అనేక చోట్ల ఈ రోజు తీవ్రమైన వడగాడపులు వీస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. ఐపీఎల్ క్రికెట్ లో ఈ రోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ తలపడతాయి.

---------------------------

**PM ITALY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న రాత్రి ఇటలీ రాజధాని రోమ్‌కు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఇటలీ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ, అంతర్జాతీయ సహకార శాఖ మంత్రి ఆంటోనియో తజానీ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి మోదీ ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని అధ్యక్షుడు సెర్గియో మట్టరెల్లాలతో చర్చలు జరపనున్నారు. భారత్-ఇటలీ మధ్య సహకారాన్ని, ముఖ్యంగా 'భారత్-మధ్యప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్' ను ఎలా బలోపేతం చేయాలనే అంశంపై ఈ పర్యటనలో ప్రధానంగా దృష్టి సారించనున్నారు. అలాగే ఉమ్మడి వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక 2025-2029 పురోగతిని కూడా ఇరు దేశాల నేతలు సమీక్షించనున్నారు. ప్రధానమంత్రి మోదీ యునైటెడ్ నేషన్స్ కి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని కూడా సందర్శించనున్నారు. దీని ద్వారా బహుళ పక్ష ప్రపంచ ఆహార భద్రత పట్ల భారతదేశానికి

ఉన్న నిబద్ధతను ఆయన చాటిచెప్పనున్నారు. భారతదేశం, ఇటలీల మధ్య చిరకాలంగా బహుముఖ భాగస్వామ్యం కొనసాగుతోందని, ఈ పర్యటన ఇరు దేశాల సంబంధాలకు మరింత నూతన ఉత్తేజాన్ని ఇస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతకుముందు ప్రధానమంత్రి మోదీ జూన్ 2024లో జి7 సదస్సులో పాల్గొనేందుకు ఇటలీని సందర్శించారు. ఈరోజు ఇటలీ ప్రధానమంత్రితో జరగబోయే సమావేశం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు మోదీ తెలిపారు. ఇరు దేశాల మధ్య చర్చలు భారత్-ఇటలీ సంబంధాలను మరింత బలోపేతం చేయడంపైనే ప్రధానంగా దృష్టి సారిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో శ్రీ మోదీ మాట్లాడుతూ.. రోమ్‌లో ల్యాండ్ అయిన తర్వాత తనకు ప్రధాని మెలోనిని రాత్రి భోజనం సందర్భంగా కలిసే అవకాశం లభించిందని, ఆ తర్వాత తామిద్దరం కలిసి ప్రసిద్ధ 'కొలోసియం'ను సందర్శించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ఇరు దేశాల నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు చెప్పారు. భారత్-ఇటలీ స్నేహాన్ని మరింత పెంపొందించుకోవడానికి ఈరోజు జరిపే చర్చలు మరింత దోహదపడతాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. మరొక పోస్ట్‌లో, నిన్న సాయంత్రం రోమ్‌లో తనకు ఘనస్వాగతం పలికినందుకు ఇటలీలోని భారతీయ సమాజానికి ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశం పట్ల వారికి ఉన్న లోతైన అభిమానం, భారత్-ఇటలీ సంబంధాలను బలోపేతం చేయడంలో వారి నిబద్ధత నిజంగా ప్రశంసనీయమని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయులు దేశం గర్వించేలా చేస్తూనే ఉన్నారని ఆయన కొనియాడారు.

**NSD**

**---------------------------**

**US FM VISIT INDIA**

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఈనెల 23 నుండి నాలుగు రోజుల పాటు మన దేశంలో పర్యటించనున్నారు. ఆయన భారతదేశంలో పర్యటించడం ఇదే తొలిసారి కాగా రూబియో కోల్‌కతా, ఆగ్రా, జైపూర్  న్యూఢిల్లీ నగరాలను సందర్శించనున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది. భారత ఉన్నతాధికారులతో  జరిగే సమావేశాలలో రూబియో

ఇంధనం, భద్రత, వాణిజ్యం, రక్షణ సహకారంపై చర్చిస్తారని స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి టామీ పిగోట్ తెలిపారు. న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం, ఆస్ట్రేలియా, జపాన్, అమెరికాతో కూడిన 'క్వాడ్' కూటమి సమావేశానికి భారతదేశం వేదిక కానున్నాడని, ఈ సమావేశానికి రూబియో హాజరవుతారని పేర్కొంది. పశ్చిమ ఆసియా సంక్షోభం వంటి తీవ్రమైన ప్రపంచ సవాళ్లతో పాటు ఇతర కీలక అంశాలపై చర్చించేందుకు వచ్చే వారం క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశాన్ని నిర్వహించడానికి భారతదేశం సిద్ధమైంది. మే 26న న్యూఢిల్లీలో జరగనున్న ఈ సమావేశానికి విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అధ్యక్షత వహిస్తారు.

**NSD**

---------------------------

**PM - RIGHTEOUS CONDUCT**

ధర్మబద్ధమైన ప్రవర్తన అనేది కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, సమగ్ర సమాజాన్ని ప్రకాశింపజేసే దీపం లాంటిదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పేర్కొన్నారు. సోషల్ మీడియా పోస్ట్‌లో సంస్కృత సుభాషితాన్ని పంచుకుంటూ ఆయన, ఈ ఆదర్శాన్ని అందిపుచ్చుకుని, నేడు దేశ ప్రజలందరూ సంపూర్ణ నిగ్రహం, సామర్థ్యం  కర్తవ్య దీక్షతో దేశ నిర్మాణంలో నిమగ్నమయ్యారని ప్రధాని ప్రముఖంగా ప్రస్తావించారు. ఏది చేయాలి, ఏది చేయకూడదు అనే నిర్ణయం ఒకరి వ్యక్తిగత అభిప్రాయం లేదా తాత్కాలిక భావోద్వేగాలపై ఆధారపడి ఉండకూడదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రవర్తనకు సరైన దిశానిర్దేశాన్ని, క్రమశిక్షణను అందించే శాస్త్రాలలో పొందుపరిచిన సుప్రసిద్ధ ప్రమాణాల ఆధారంగానే ఆ నిర్ణయాలు ఉండాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయా ప్రమాణాల వ్యవస్థకు అనుగుణంగానే నడుచుకోవాలని, అప్పుడే వారి ప్రవర్తన సమతుల్యంగా, ప్రామాణికంగా అర్థవంతంగా మారుతుందని ప్రధానమంత్రి చెప్పారు.

**NSD**

---------------------------

**REV. RIJIJU- MINORITY CONFERENCE**

మైనారిటీలకు భారతదేశం అత్యంత సురక్షితమైన అందరినీ కలుపుకుపోయే దేశాలలో

ఒకటిగా నిలిచిందని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు అన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన 'రాష్ట్ర మైనారిటీ కమిషన్ల సమావేశం'లో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత ఉపఖండంలోని పొరుగు దేశాలను పరిశీలిస్తే, అక్కడ మైనారిటీ వర్గాలు తమ మనుగడకే ముప్పు వాటిల్లే సవాళ్లను ఎదుర్కొంటూ, భారతదేశంలో ఆశ్రయం పొందుతున్న సందర్భాలను మనం తరచుగా చూస్తుంటామని రిజిజు పేర్కొన్నారు. ఆఫ్ఘనిస్తాన్ నుండి శ్రీలంక వరకు, ఈ ప్రాంతంలోని మైనారిటీలు భారతదేశాన్ని తమకు ఆశ్రయం, భద్రత గౌరవాన్ని ఇచ్చే స్థానంగా చూశారని ఆయన అన్నారు. మైనారిటీ వర్గాల సమస్యలు, ఫిర్యాదులను పరిష్కరించడంలో రాష్ట్ర మైనారిటీ కమిషన్లు మరింత చురుకైన పాత్ర పోషించాలని మంత్రి పిలుపునిచ్చారు. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా 'ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం' 'ప్రధాన మంత్రి విరాసత్ కా సంవర్ధన్' వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

**NSD**

---------------------------

**RAJNATH - SOTH KOREA**

రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ ఈరోజు సియోల్‌లో దక్షిణ కొరియా రక్షణ మంత్రి అన్ గ్యు బాక్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రాంతీయ శాంతి, స్థిరత్వం  సాంకేతిక సహకారం పట్ల ఉమ్మడి నిబద్ధతతో.. భారత్-దక్షిణ కొరియా రక్షణ, రక్షణ పరిశ్రమ  వ్యూహాత్మక సహకారాన్ని మరింత పెంపొందించుకునే మార్గాలపై వారు చర్చించారు. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో శ్రీ సింగ్ మాట్లాడుతూ.. రక్షణ సైబర్ సహకారాన్ని పెంపొందించుకోవడానికి భారతదేశం దక్షిణ కొరియా ఒప్పందాలను మార్చుకున్నాయని, ఈ సమావేశం అత్యంత ఫలప్రదంగా జరిగిందని పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**NADDA – GENEVA**

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా జెనీవాలో జరిగిన 79వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీలో సార్వత్రిక ఆరోగ్య కవరేజ్, డిజిటల్ హెల్త్ ఆవిష్కరణలు ప్రపంచ ఆరోగ్య సంఘీభావం

పట్ల భారతదేశానికి ఉన్న నిబద్ధతను పునరుద్ఘాటించారు. నిన్న "ప్రపంచ ఆరోగ్యాన్ని పునర్నిర్మించడం: ఒక ఉమ్మడి బాధ్యత" అనే ఇతివృత్తంతో జరిగిన ఈ మహాసభలో శ్రీ నడ్డా ప్రసంగిస్తూ, 'మొత్తం ప్రభుత్వం' 'మొత్తం సమాజం' అనే సమగ్ర విధానంతో సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దిశగా భారతదేశం సాధిస్తున్న ప్రగతిని ప్రముఖంగా ప్రస్తావించారు. దేశ వ్యాప్తంగా 1 లక్షా 85 వేలకు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను అందుబాటులోకి తెచ్చి, సమాజంలోని క్షేత్రస్థాయిలోనే సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్నట్లు ఆయన ప్రపంచ ప్రతినిధులకు తెలియజేశారు.

**S/B – JP NADDA**

**NSD**

---------------------------

**TG INTER**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలో ఈ రోజు Public Administration Paper –I కి Set 'C' ప్రశ్నా పత్రాన్ని ఎంపిక చేసినట్లు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి తెలియచేశారు.

**DESK**

----------------------------

**IMD- WEATHER**

ఈరోజు ఢిల్లీ, పంజాబ్, హర్యానా చండీగఢ్ ప్రాంతాలలో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ (IMD) 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. అలాగే ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ విదర్భ ప్రాంతాలలో రాత్రి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరిస్తూ 'రెడ్ అలర్ట్' ప్రకటించింది. వచ్చే రెండు రోజుల పాటు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, నైరుతి బీహార్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, యానాం, మరాఠ్వాడా ఒడిశా రాష్ట్రాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

**NSD**

---------------------------

**CHINA-RAINS**

చైనాలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాలు, వరదలు తీవ్ర బీభత్సం సృష్టించాయి. ఈ ప్రకృతి

వైపరీత్యం కారణంగా కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోగా, మరికొంతమంది గల్లంతయ్యారు.

**NSD**

**--------------------------**

**REV. MORN. IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో ఈరోజు జరగబోయే మ్యాచ్‌లో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 07:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**--------------------------**

**GAURAV DP-1 20.05.2026**

**PM - RIGHTEOUS CONDUCT**

Prime Minister Narendra Modi today noted that righteous conduct is like a lamp that illuminates not only an individual but the entire society. Sharing Sanskrit Subhashitam, in a social media post, the Prime Minister highlighted that by adopting this very ideal, the people of the country are engaged in nation-building today with complete restraint, capability, and devotion to duty. The Prime Minister further said that the determination of what should be done and what should not be done, should not be based on subjective opinion or momentary impulse. Mr Modi said, it should be based on a well-established standard enshrined in the scriptures, which provides direction and discipline to conduct. Mr Modi highlighted that a person ought to act in accordance with that established system of standards, so that one's conduct becomes balanced, validated and meaningful.

**<><>DIPENDRA/ADITYA/1100**

**TRIPTI:SWATI MP-I**

**20.05.2026**

**PM-ITALY WITH V/C**

Prime Minister Narendra Modi arrived in Rome last night on his first bilateral visit to Italy, where he is set to ink agreements in key sectors including trade, defence, mobility, maritime security, port-related cooperation, and clean energy. He was received at the airport by Italy's

Foreign Minister, Antonio Tajani.

Later, the Prime Minister of Italy, Giorgia Meloni, hosted a dinner in honour of Mr Modi. After the dinner, Mr. Modi reached the Anantara Palazzo Naiadi Hotel, where a jubilant and cheering Indian diaspora welcomed him. They recited hymns and chanted his name as he greeted them.

[ Sound Effect ]

Prime Minister Modi reciprocated warmly, greeting and shaking hands with members of the community. He also unveiled a painting by Italian artist Giampaolo Tomassetti, created specially to depict the ghats of Varanasi and capture the cultural and spiritual essence of India's ancient and eternal city. More from our correspondent:

**(V/C-SUPERNA)**

***Prime Minister Narendra Modi will call on the President of Italy, Sergio Mattarella, at the Quirinal Palace today, where he will be accorded a Guard of Honour. The day's engagements include delegation-level talks, press statements, exchange of Memoranda of Understanding, bilateral meetings, and a visit to the Food and Agriculture Organisation. Prime Minister Modi will also plant a Morus nigra (black mulberry) tree, a species that symbolically connects India and Italy through its culinary, medicinal, and cultural significance. SUPERNA BHATIA FROM ROME.***

**<><><>SUPERNA BHATIA/ROME/MAIL/0714**

**GAURAV DP-1 20.05.2026**

**RAJNATH - SOTH KOREA**

Defence Minister Rajnath Singh today held a meeting with his South Korean counterpart, Ahn Gyu Back in Seoul. During the meeting, they discussed ways to further deepen India-South Korea defence, defence industry and strategic cooperation, with a shared commitment towards regional peace, stability and technological collaboration. In a social media post, Mr Singh said, it was a highly productive meeting as India and South Korea exchanged Agreements on Promoting Defence Cyber Cooperation. The MoU was exchanged between the National Defence College of India, the Korea National Defence University and UN Peacekeeping Cooperation. The Minister said that he is looking forward to strengthening the special strategic partnership between the two nations.

Earlier, Mr Singh laid a wreath at the National Cemetery of Korea and paid homage to the brave soldiers who made the supreme sacrifice in the service of their nation. He said, their courage, dedication and spirit of patriotism remain an enduring source of inspiration. The Minister said, India stands in solidarity with South Korea in honouring the legacy of its heroes.

**<><>DIPENDRA/1049 HRS**

**TRIPTI** **MP-II**

**20.05.2026**

**NADDA - GENEVA**

Union Health Minister Jagat Prakash Nadda reaffirmed India’s commitment to Universal Health Coverage, digital health innovation, and global health solidarity at the 79th World Health Assembly in Geneva. Addressing the assembly themed "Reshaping Global Health: A Shared Responsibility", yesterday, Mr Nadda highlighted India's progress towards Universal Health Coverage, anchored in a 'whole-of-government' and 'whole-of-society' approach. The Health Minister also informed the global gathering that India has operationalised over 1 lakh 85 thousand Ayushman Arogya Mandirs across the country, delivering comprehensive primary healthcare services right at the community level. He also informed that Ayushman Bharat Digital Mission is strengthening India’s national digital health ecosystem by creating over 880 million unique digital health identities, which facilitate longitudinal health records and a seamless continuum of care.

**BYTE - JP NADDA**

On the sidelines of the Assembly, Mr Nadda met his Bhutanese counterpart Lyonpo Tandin Wangchuk and reaffirmed India’s ‘Neighbourhood First’ policy. The leaders highlighted the strong and multi-faceted partnership between the two nations. In a social media post, the Health Ministry said, India also expressed willingness to share best practices in digital health, including telemedicine, and discussed access to affordable medicines through possible Jan Aushadhi Kendras in Bhutan.

Mr Nadda also held a bilateral meeting with Nepal’s Health Minister Neesha Mehta. He congratulated her on assuming office. They recalled the deep-rooted civilizational and cultural ties between India and Nepal and expressed confidence in further strengthening the longstanding partnership.

**CHIRAG/IANS/NET/0555**

**TAPAN** **EP-I** **19-05-2026**

**REV. RIJIJU- MINORITY CONFERENCE**

**Union Minister for Minority Affairs Kiren Rijiju has said that India remains one of the safest and most inclusive homes for minorities. He said this while addressing the Conference of State Minorities Commissions, organised in New Delhi today. Mr Rijiju said, when we look at neighboring countries in the Indian subcontinent, we often see minority communities facing existential challenges and seeking refuge in India. He said, from Afghanistan to Sri Lanka, minorities from across the region have looked towards India as a place of shelter, security and dignity. The Minister called upon the State Minorities Commissions to play a proactive role in addressing the issues and grievances of minority communities.**

Mr Rijiju said that Narendra Modi government is working with the vision of welfare and development of every citizen of the country. He said, the Schemes like Pradhan Mantri Jan Vikas Karyakram and (PMJVK) and Pradhan Mantri Virasat Ka Samvardhan (PM VIKAS) are being implemented by the Ministry of Minority Affairs effectively. He reiterated the Central government's support to the State Minorities Commissions to work towards the welfare of minorities.

**( Byte - Kiren Rijiju in mail)**

Speaking on the occasion, Union Minister of State for Minority Affairs George Kurian highlighted the various schemes being implemented by the Central government for the development and employment of Minority communities. He said, PMJVK has helped reduce infrastructure gaps in minority-concentrated areas, while PM VIKAS has strengthened skill development and training opportunities. He urged the States to make full use of these schemes and move forward together towards inclusive progress. The Conference which organised by National Commission for Minorities was attended by concerned Ministers from Telangana, Bihar , Uttar Pradesh and Jharkhand and the Chairpersons and members of the State Minorities Commissions.

**ANAND/ANUPAM/2028**

**GAURAV DP - II 20.05.2026**

**CHINA-RAINS**

Heavy rain and floods have wreaked havoc in several parts of China, leaving at least 12 people dead and many missing. State media reports said the worst-hit areas include Hunan, Hubei and Guizhou provinces.

In central China's Hunan province, five people were killed and 11 remain missing after torrential rain triggered flooding in Shimen County. Rescue operations are underway and over 19 thousand residents have been relocated to safer areas. Authorities said some places recorded rainfall levels that broke historical records.

In neighbouring Hubei province, flooded streets turned into rivers, forcing rescuers to use inflatable boats to evacuate stranded residents. Three people have died and four are missing there.

In southwestern Guizhou province, four people lost their lives while five others remain unaccounted for due to heavy rain and floods. Roads were damaged, houses submerged and communication links disrupted in several areas. More than 3,700 people have been shifted to relief shelters.

**TAPAN/PTI/1144 HRS**

**TRIPTI MP-I**
**20.05.2026**

**IMD- WEATHER**

India Meteorological Department (IMD) has issued orange colour alert for heatwave to severe heat wave conditions over Delhi, Punjab, Haryana, and Chandigarh today. The weather agency has issued a red colour alert for warm night conditions over Uttar Pradesh, Madhya Pradesh and Vidarbha during the day. IMD has said that heat wave conditions are expected over Himachal Pradesh, Uttarakhand, Rajasthan, southwest Bihar,

Chhattisgarh, Telangana, Coastal Andhra Pradesh, Yanam, Marathawada, and Odisha for next two days.

Meanwhile, heavy rainfall over Andaman and Nicobar Islands, Tamil Nadu, Puducherry, Karaikal, Kerala, Mahe, and Lakshadweep is expected till tomorrow. The met department also predicted thundersquall with wind over Andhra Pradesh, Bihar, Gangetic West Bengal, Jharkhand and Odisha during the day. Jammu and Kashmir, Sub Himalayan West Bengal, Sikkim, Interior and Coastal Karnataka, Madhya Maharashtra, Konkan, Goa along with North eastern States will experience thunderstorms accompanied with lightning and gusty winds.

**<><>ADITYA/0732**

**IPL CRICKET:**

In IPL Cricket, Rajasthan Royals defeated Lucknow Super Giants by 7 wickets in a high scoring match at the Sawai Mansingh Stadium in Jaipur last night keeping their Playoff hopes alive. Royal Challengers Bengaluru, Gujarat Titans and Sunrisers Hyderabad have already qualified for the playoffs. Mumbai Indians and Lucknow Super Giants are out of the race. In today's fixture, Kolkata Knight Riders will take on Mumbai Indians at the iconic Eden Gardens in Kolkata. The match will begin at 07:30 PM.

US Secretary of State Marco Rubio will undertake a four-day visit to India beginning May 23. This will be his first visit to India. US State Department has announced the visit that will take Rubio to Kolkata, Agra, Jaipur and New Delhi. State Department spokesman Tommy Pigott said, Secretary Rubio will discuss energy, security, trade, and defence cooperation during meetings with senior Indian officials. US embassy in New Delhi said that India will host a meeting of the Quad group, which includes Australia, Japan and United States and Secretary Rubio will attend the meeting. India is set to host a meeting of Quad foreign ministers next week that is expected to deliberate on pressing global challenges, including the fallout of the West Asia crisis. The New Delhi meeting is planned for May 26, and it is scheduled to be attended by Rubio, Australian Foreign Minister Penny Wong and Japanese Foreign Minister Motegi Toshimitsu, with External Affairs Minister S Jaishankar presiding over it.